Downloaded From : http://cbseportal.com/

This Question Paper consists of 32 questions and 8 printed pages.

Roll No. | | | | | | | | | | | | |

Code No. 58/S/A/T

Set - **A**

# TELUGU

# తెలుగు

# (205)

**Day and Date of Examination** ______________________

**Signature of Invigilators** 1. ______________________

2. ______________________

సూచనలు :

1. అభ్యర్థి తన రోల్ నంబరు ప్రశ్నాపత్రంలోని తొలి పుటపై వేయాలి.
2. ప్రశ్నపత్రంలోని మొత్తం పుటల సంఖ్య, ప్రశ్నపత్రం తొలిపుట పై భాగంలో పుటల సంఖ్యతో సరిపోయిందో లేదో సరిచూచుకోవాలి. ప్రశ్నలు వరుస క్రమంలో ఉన్నది, లేనిది కూడ సరిచూచుకొనవలెను.
3. సంక్షిప్త **(ఆబ్జెక్టివ్)** ప్రశ్నలలో ప్రతి ప్రశ్నకు **A, B, C, D** అనే నాలుగు జవాబులున్నాయి. సరైన సమాధానం గుర్తించి, మీకిచ్చిన సమాధాన పత్రంలోనే రాయాలి.
4. సంక్షిప్త **(ఆబ్జెక్టివ్)** ప్రశ్నలకు వేరుగా సమయాన్ని కేటాయించలేదు. అన్ని ప్రశ్నలకు నిర్ణీత గడువు లోపల జవాబులు వ్రాయాలి.
5. సమాధానాల పుస్తకంలో ఎటువంటి గుర్తులు, సంజ్ఞలు, రోలు నంబరు వేయరాదు. దీన్ని అతిక్రమించిన వాళ్లు అనర్హులుగా గుర్తింపబడతారు.
6. ప్రశ్నపత్రం యొక్క కోడ్ నెం. **Code No. 58/S/A/T-A** సమాధాన పత్రం మీద రాయాలి.



Downloaded From : http://cbseportal.com/ Courtesy : NIOS

Downloaded From : http://cbseportal.com/

# TELUGU

# తెలుగు

# (205)

సమయం : 3 గంటలు | గరిష్ట మార్కులు: 100

గమనిక:

1. అన్ని ప్రశ్నలకు జవాబులు రాయండి.
2. ప్రతి ప్రశ్నకు మార్కులు సూచింపబడ్డాయి.
3. నిర్దేశిత సమయంలోనే జవాబులు వ్రాయాలి.

---

బహుళైచ్ఛిక ప్రశ్నలు: వీటి సమాధానాలు మీ సమాధాన పుస్తకంలో రాయండి. **10 x 1 = 10 మా.**

**1.** రసజ్ఞత లేని చదువు ఎలాంటిది?

(A) అర్థవంతమైనది (B) నిరర్థకమైనది

(C) తగినది (D) నేర్వదగినది

**2.** భిన్న సంస్కృతులకు, సంప్రదాయాలకు కాణాచియైన దేశం

(A) బంగ్లాదేశ్ (B) భారతదేశం

(C) చైనా (D) నేపాల్

**3.** వేదకాలం నుండి భారతీయులు పాటిస్తున్నది

(A) పరమత సహనం (B) పరమత ద్వేషం

(C) పరస్పర ద్వేషం (D) పరమత సేవ

**4.** ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ 37వ వార్షిక సమావేశం ఎక్కడ జరిగింది?

(A) ఢిల్లీ (B) కోల్‌కతా

(C) పూనా (D) హైదరాబాదు



Downloaded From : http://cbseportal.com/ Courtesy : NIOS

Downloaded From : http://cbseportal.com/

5. విశ్వ మానవ కల్యాణ కవచం వంటిది

(A) మనుచరిత్ర (B) భగవద్గీత

(C) రాజ్యాంగం (D) మేఘ సందేశం

6. నీవేమైనా చేయగలవు. గేయం ఏ గ్రంథంలోనిది?

(A) అనసూయ (B) పాలేరు

(C) పాటల తోట (D) మహా ప్రస్థానం

7. మహాంధ్రోదయం రచించినది ఎవరు?

(A) శ్రీ శ్రీ (B) ఆరుద్ర

(C) బాలగంగాధర్ తిలక్ (D) దాశరథి

8. జంఘాల శాస్త్రి తన ఉపన్యాసంలో దేని గురించి మట్లాడారు?

(A) పర భాష (B) స్వభాష

(C) ఉర్దూ భాష (D) పారశీకము

9. "నను పాలింపగ నడిచి వచ్చితివా" అన్న కవి

(A) త్యాగయ్య (B) క్షేత్రయ్య

(C) అన్నమయ్య (D) రామదాసు

10. తాళ్లపాక తిమ్మక్కను మొదటి కవయిత్రిగా పరిచయం చేసినవారు

(A) తిరుపతి శాస్త్రి (B) రాళ్లపల్లి అనంత కృష్ణ శర్మ

(C) వేటూరి ప్రభాకర శాస్త్రి (D) మానవల్లి రామకృష్ణ కవి

11. గురజాడ బోధించిన దేశభక్తిని వివరించండి. **5**

**లేదా**

భాషాభిమానాన్ని ఎట్లా పెంపొందించుకోవాలి?



Downloaded From : http://cbseportal.com/ Courtesy : NIOS

Downloaded From : http://cbseportal.com/

**12.** త్యాగరాజ కీర్తనల ప్రత్యేకతను వివరించండి. **5**

**లేదా**

బాపూజీ స్వాతంత్య్ర సమరాన్ని సాగించిన విధాన్ని తెల్పండి.

**13.** తాళ్లపాక తిమ్మక్క గురించిన ప్రత్యేకతలను తెల్పండి. **4**

**లేదా**

దుర్గాభాయి దేశ్‌ముఖ్ జైలు జీవితాన్ని వర్ణించిండి.

**14.** శివ తాండవం అంటే ఏమిటో తెలుపండి. **4**

**లేదా**

మన ప్రాంతపు (రాష్ట్రపు) గిరిజనుల వృత్తుల గురించి సోదాహరణంగా తెలపండి.

**15.** మొల్ల కవయిత్రిని గురించి మీ మాటలలో తెలపండి. **4**

**లేదా**

విజయ నగర రాజుల కాలపు సంగీత, సాహిత్యాలను గురించి వివరించండి.

**16.** కింది వాటిల్లో ఆరింటికి జవాబులు రాయండి. **6x3=18**

అ. "కంప్యూటర్" గురించి రాయండి.

ఆ. మొల్ల

ఇ. రాత వల్ల వచ్చే ప్రయోజనాలు

ఈ. వేమన శతకాలు

ఉ. కొడవటిగంటి కుటుంబరావు

ఊ. ఎందుకు పారేస్తాను నాన్నా కథా సారాంశము

ఎ. గుర్రం జాషువా

ఏ. సంస్కృత గ్రంథాలలోని ఛందో ప్రత్యేకత

ఐ. ఆంధ్ర మహిళా సభ

ఒ. శివతాండవం జరిగేటప్పుడు పక్షులు ఏమని పలికాయి



Downloaded From : http://cbseportal.com/ Courtesy : NIOS

Downloaded From : http://cbseportal.com/

**17.** కింది పద్యాల్లో ఒక దానికి ప్రతి పదార్థ తాత్పర్యం రాయండి. **5**

కొంకక సావధానమతి గూర్చి వినుండిదె, మత్కుమారికై
యుంకువ సేసినాడ వివిధోజ్జ్వలమైన ధనంబు, గాన నీ
శంకరు చాప మెక్కిడిన సత్త్వ ఘనుండగు వానికిత్తు నీ
పంకజనేత్ర సీత, నర పాలకులార నిజంబు సెప్పితిన్

**లేదా**

తనయుడు గాడు శాత్రవుడు దానవ భర్తకు వీడు దైత్య చం
దనవనమందు గంటకయుత క్షితిజాతముభంగి బుట్టినా
డనవరతంబు రాక్షస కులాంతకు బ్రస్తుతి సేయుచుండ దం
డనమున గాని శిక్షులకు డాయడు పట్టుడు కొట్టు డుద్ధతిన్

**18.** బారిష్టరు పార్వతీశం గురించి మీ మాటల్లో వివరించండి. **5**

**19.** పార్వతీశం రైలు ప్రయాణాన్ని వివరించండి. **4**

**లేదా**

పార్వతీశం ఇంగ్లండు అనుభవాలను వివరించండి.

**20.** కింది వాటిల్లో రెంటికి జవాబులు రాయండి. **2x3=6**

అ. కొలంబోలో ఇంగ్లండు వెళ్లటానికి పార్వతీశం ఎవరిని ఆశ్రయించాడు?

ఆ. పార్వతీశం చెన్నపట్నం రైలు స్టేషన్ అనుభవాలను తెల్పండి.

ఇ. పార్వతీశానికి స్నేహితుని హితోపదేశం ఏమిటి?



Downloaded From : http://cbseportal.com/ Courtesy : NIOS

Downloaded From : http://cbseportal.com/

**21.** కింది వాటిల్లో ఒక దానికి 10 వాక్యాల జవాబు రాయండి. **3**

అ) పర్యావరణ కాలుష్యం

ఆ. నేటి యువత-సమాజం

ఇ. ప్రపంచ తెలుగు మహాసభల గురించి మిత్రునికి లేఖ

**22.** కింది పద్యానికి భావం రాయండి. **3**

అల్పుడెప్పుడు పల్కు నాడంబరముగాను
సజ్జనుండు పల్కు చల్లగాను
కంచు మ్రోగునట్లు కనకంబు మ్రోగునా
విశ్వదాభి రామ వినుర వేమ.

**లేదా**

కింది వచనం చదివి, దాని క్రింది ప్రశ్నలకు జవాబులు రాయండి.

దుర్గాభాయి స్త్రీ జనాభ్యుదయానికి,, దేశ ప్రగతికి ఎంతగానో కృషి చేసారు. 1946వ సంవత్సరంలో నెహ్రూ ఆహ్వానంపై ఢిల్లీ వెళ్లి 1950వ సంవత్సరం వరకు భారత రాజ్యాంగ నిర్మాణ సభా సభ్యురాలిగా పని చేశారు.

ప్రశ్నలుః

అ. దుర్గాబాయి దేని కోసం కృషి చేశారు?

ఆ. ఎవరి ఆహ్వానం దుర్గాబాయికి లభించింది?

ఇ. ఏ సంవత్సరం వరకు భారత రాజ్యాంగ నిర్మాణంలో సభ్యురాలిగా ఉన్నారు?

**23.** క్రింది వాటిల్లో రెంటికి అర్థాలు వేసి, వాటిని సొంత వాక్యాల్లో ప్రయోగించండి. **2x2=4**

అ. గర్వ కారణం

ఆ. కొరకరాని కొయ్య

ఇ. తల మానికం

ఈ. కాకతాళీయం

**లేదా**



Downloaded From : http://cbseportal.com/ Courtesy : NIOS

Downloaded From : http://cbseportal.com/

క్రింది వాటిల్లో రెండిని సోదాహరణంగా వివరించండి.

అ. విభక్తులు

ఆ. వాక్యం

ఇ. ఆగమం

ఈ. బహుళం

**24.** ఉపమాలంకారాన్ని లేదా అతిశయోక్తి అలంకారాన్ని వివరించండి. **2**

**25.** మత్తేభ పద్య లక్షణాలను వివరించండి. **3**

**లేదా**

నిన్నున్ మెచ్చరు నీతపాద మహిమ న్నీ తోడి దైత్యార్భకుల్ -

ఈ పాదము లోని గణాలు గుర్తించి ఏ పద్య పాదమో తెల్పండి.

**26.** కింది వాటిల్లో రెండు సమాసాలు వివరించండి.

అ. నిర్మల భక్తి

ఆ. కీర్తి ప్రతిష్ఠలు

ఇ. రాజ కుమారులు

ఈ. అవనీశ తిలకుడు

**27.** కింది వాటిల్లో రెండింటి సంధి విశేషాలు తెల్పండి. **2**

అ. రామాలయం

ఆ. చాపమెక్కడిది

ఇ. భూమీశ

ఈ. ప్రాణేశ్వరుడు



Downloaded From : http://cbseportal.com/ Courtesy : NIOS

Downloaded From : http://cbseportal.com/

**28.** కింది వాటిల్లో ఒకదానికి వ్యుత్పత్తి అర్థం రాయండి. **1**

అ. నరపాలకులు

ఆ. పంకజము

ఇ. అమరులు

**29.** కింది పదాలకు ప్రకృతి, వికృతులు రాయండి. **2**

అ. భాష

ఆ. దృష్టి

ఇ. కబ్బము

ఈ. ఆశ్చర్యము

**30.** క్రింది వాటిల్లో రెండికి నానార్థాలు రాయండి. **2**

అ. మిత్రుడు

ఆ. రాజు

ఇ. ఉత్తరం

ఈ. గుణము

**31.** మీ పాఠ్యాంశమాధారంగా క్రింది ఖాళీలను పూరించండి. **3**

అ. తినగ తినగ _________తీయనుండు.

ఆ. ప్రపంచంలో భారతదేశానికి ఒక_______________-స్థానముంది.

ఇ. శ్రీకృష్ణుడు _________వద్ద విద్య నేర్చాడు.

**32.** కింది పదాలను నిఘంటువు క్రమంలో అమర్చి అర్థాలు రాయండి. **3**

అ. అమ్మ

ఆ. కల

ఇ. నది

ఈ. పండు

ఉ. పగ

ఊ. జలము



Downloaded From : http://cbseportal.com/ Courtesy : NIOS